# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ శనివారం, 15 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 219 పేజీలు 08 వెల : 6/-


'సీతారామ భూసేకరణ'ను

## పూర్తిచేయాలి

- ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలి
- అధికారులకు నీటి పారుదల మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

సీతారామ ప్రాజెక్టుకు భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల పురోగతిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి మంత్రి ఉత్తమ్ చర్చించారు. సత్తుపల్లి ట్రంక్, సీతారామ ప్రాజెక్ట్ పురోగతి, భూసేకరణ, ఖర్చు, నాణ్యత, భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, పంప్‌హౌస్-4 నిర్మాణాన్ని ఈ ఏడాదిలో పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల్లో సమస్యలు ఎదురైతే వెంటనే సమాచారం అందించాలని, సీతమ్మసాగర్ బరాజ్ నిర్మాణాన్ని రాబోయే మూడేళ్లలో పూర్తిచేయాలని సూచించారు.



## అక్రమమొరం తరలింపును అడ్డుకొన్న గ్రామస్తులు



3లో..

# గ్రూప్-3 ఫలితాలు విడుదల

- సత్తా చాటిన పురుషులు టాప్ 10లో ఒక్కరు.. టాప్ 50లో 4గురు మహిళలు
- 2,49,567 మంది జనరల్ ర్యాంకుల ప్రకటన
- అతి తక్కువ సమయంలోనే ఫలితాలు :టిజిపిఎస్‌సి చైర్మన్ బుర్రా వెంకటేశం




టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షా ఫలితాలను విడుదల చేసింది. మొత్తం 2లక్షల 49వేల 557 మందికి సంబంధించిన జనరల్ ర్యాంకులతో పాటే ఫైనల్ కీని సైతం విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెల 10న గ్రూప్ 1, 11న గ్రూప్ 2 ఫలితాలు విడుదల చేసిన టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 3 ఫలితాలను శుక్రవారం విడుదల చేసింది. ఈ సారి గ్రూప్ 3లో పురుషులు సత్తా చాటారు. 400 మార్కులకు జరిగిన పరీక్షలో ఓ అభ్యర్థి 339.239 మార్కులు సాధించారు. మొదటి పది ర్యాంకుల్లో కేవలం ఒక్కరు మాత్రమే మహిళ కాగా మొదటి 50 ర్యాంకుల్లో కేవలం 4 మహిళలే ఉండటం గమనార్హం. 2022 డిసెంబర్ లో మొత్తం 1388 పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయగా 5 లక్షల 36వేల 400 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది నవంబర్ 17,18 తేదీల్లో నిర్వహించిన పరీక్షకు 50.24 శాతం అంటే 2 లక్షల 67వేల 921 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. వీరిలో 18 వేల 364 మంది ఓఎంఆర్ ఇన్ వ్యాలీడ్ కాగా 2 లక్షల 49వేల 557 మంది జనరల్ ర్యాంకులను టీజీపీఎస్సీ ప్రకటించింది. జనవరి 8న గ్రూప్ 3 ప్రాథమిక కీ విడుదల చేసిన కమిషన్ 8 నుంచి 12వ తేదీ వరకు కీ పై అభ్యంతరాలను స్వీకరించింది. అయా అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించిన అనంతరం తుది కీ, జనరల్ ర్యాంకులు విడుదల చేసినట్టు కమిషన్ పేర్కొంది. అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్‌లో లాగిన్ ఐడీ ద్వారా ఫలితాలు చూసుకోవచ్చని తెలిపింది. జనరల్ ర్యాంకుల ఆధారంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి ఎంపికైన అభ్యర్థులకు వ్యక్తిగత సమాచారం ఇవ్వటంతోపాటు వెబ్ సైట్ లోనూ

మిగతా 2లో..

# హెచ్‌ఎండిఏ పరిధి విస్తరణ..

- హెచ్‌ఎండిఏ ఇకనుండి హైదరాబాద్ మెట్రో పాలిటన్ రీజియన్
- 11జిల్లాలు,104 మండలాలు,1355 రెవెన్యూ గ్రామాలు,10472.72 స్క్వేర్ కిలో మీటర్ల మేర విస్తరణ
- హైదరాబాద్, మహబూబ్నగర్ మెదక్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా, నాగర్ కర్నూల్, నల్లగొండ, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాలు
- తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రోపాలిటీన్ రీజియన్ గా మారుస్తూ 12న ఉత్తర్వులు జారీ




టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

2008లో ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి ప్రభుత్వం అప్పట్లో జీవో ఏంఎస్ నెంబర్. 570 తేదీ 25-8-2008 నా హైదరాబాద్ మహానగర వ్యవస్థను (హెచ్ ఎం డి ఏ) ఏర్పాటు చేసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ప్రణాళిక బద్ధమైన అభివృద్ధిని సమన్వయ పరచడం, పర్యవేక్షించడం ప్రోత్సహించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జి ఓ ఎం ఎస్ నెంబర్ 68 తేదీ 12 మార్చ్ 2025న హెచ్‌ఎండిఏ పరిధిని విస్తరిస్తూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రీజియన్ పరిధిలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ సిటీ డెవలప్మెంట్ థర్టీ (ఎఫ్ సి డి ఏ) పేరుతో, ప్రత్యేక ప్రాంత అభివృద్ధి అథారిటీ ఏర్పాటు చేసింది. హైదరాబాద్ మెట్రో మెట్రోపాలిటీ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి తేస్తూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి వచ్చే హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని ప్రాంతీయ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హెచ్‌ఎండిఏను విస్తరించి హెచ్‌ఎంఆర్ (రీజియన్) పరిధిలో హెచ్‌ఎండిఏ పరిధిలో ఉన్న జిల్లాలో మండలాలు గ్రామాల విస్తరణల భాగంగా హైదరాబాదులోని కొన్ని మండలాలు మహబూబ్నగర్, మెదక్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లా, నాగర్ కర్నూల్, నల్లగొండ, సంగారెడ్డి, సిద్దిపేట , వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని గ్రామాలను త్రిబుల్ ఆర్ రోడ్డు వరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ పరిధిలోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రీజియన్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ లు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు హైదరాబాద్ వాటర్ సప్లై సివిరేజ్ బోర్డ్, తెలంగాణ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలతో పాటు, ఇతర సంస్థల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ఈ సంస్థ పనిచేస్తుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ పరిధిలో అదనంగా 11 జిల్లాల్లోని 14 మండలాలు, 1355 రెవిన్యూ గ్రామాల పరిధిలో 10472-72 స్క్వేర్ మీటర్ల పరిధిని రీజియన్ పరిధిలోకి తెచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లా లోని భువనగిరి మండలంలో 26 గ్రామాలు, బీబీనగర్ మండలంలో 25 గ్రామాలు, బొమ్మలరామారం మండలం లో 23 గ్రామాలు, బీబీనగర్ మండల పరిధిలో కలిగి ఉన్న 25 గ్రామాలు, చౌటుప్పల్ మండల పరిధిలో కలిగి ఉన్న 18 గ్రామాలు, నారాయణపురం మండలానికి చెందిన 17 గ్రామాలు, పోచంపల్లి మండలం చెందిన 25 గ్రామాలు, రాజపేట మండల పరిధిలో బేగంపేట, చెల్లూరు గ్రామాలు, తుర్కపల్లి మండలాల్లో 22 గ్రామాలు, వలిగొండ మండలంలో తొమ్మిది గ్రామాలను హైదరాబాద్ డెవలపర్ రీజియన్ పరిధిలో తీసుకుంది..

## ఎస్‌ఎల్‌బీసీలో కొనసాగుతున్న ఆపరేషన్

- సొరంగంలోకి 30 హెచ్‌పీ లిక్విడ్ వాక్యూమ్ పంపు, ట్యాంక్



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్‌ఎల్‌బీసీ) టన్నెల్‌లో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు చేపట్టిన సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. సహాయక చర్యలపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూలు కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఆధ్వర్యంలో వివిధ రెస్క్యూ బృందాలతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. గత నెల 22న ప్రమాదం జరిగిన నాటి నుంచి రెస్క్యూ బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. శుక్రవారం నాటికి 21 రోజులైనా ఇంకా ఏడుగురు కార్మికుల జాడ గుర్తించడం కష్టంగా మారింది. ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా ఉన్న డీ1, డీ2, ప్రాంతాల్లో రెస్క్యూ బృందాలు పనులు చేపడుతున్నాయి. టీబీఎం మిషన్ ఎర్త్ కట్టర్ ఉన్న ప్రాంతం పూర్తిగా 30 అడుగుల వరకు కూరుకుపోయింది. అక్కడి వరకు మనుషులు వెళ్లి పనులు చే యడం చాలా ప్రమాదకర ంగా ఉంది. ఇక్కడ టీబీఎంకు సంబంధించిన విడిభాగాలు కటింగ్ చేసి తొలగిస్తున్నారు. అక్కడ సిమెంట్ సెగ్మెంట్ కూడా పడిపోయే పరిస్థితి ఉన్నందున సింగరేణి గనుల్లో ఉపయోగించే టైగర్ క్లాగ్స్‌ను సపోర్టుగా చేసుకుంటూ తవ్వకాలు జరుపుతున్నారు. సొరంగంలో మనుషులు వెళ్లలేని ప్రమాదకమైన ప్రాంతాల్లో రోబోలతో సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం హైదరాబాద్‌కు చెందిన ఆన్వి రోబోలను తెప్పించింది. కానీ ఇప్పటివరకు వాటి సేవలు అందుబాటులోకి రాలేదు. అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోలకు అనుసంధానంగా ప్రత్యేకంగా ఉపయోగించేందుకు 30 హెచ్‌పీ సామర్థ్యం గల పంపు మోటారు, వాక్యూమ్ ట్యాంకుతో కూడిన మిషన్‌ను సొరంగంలోకి పంపారు. రోబోతో తవ్వకాలతో పనులు వేగంగా జరుగుతాయని, వాక్యూమ్ ట్యాంకు ద్వారా గంటకు 620 క్యూబిక్ మీటర్ల బురద మట్టిని కన్వేయర్, బెల్ట్‌పై బయటకు తరలించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## హెూలీ.. రంగులకేళీ

**దేశవ్యాప్తంగా హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నపెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఆనందడోలికల్లో మునిగితేలారు. ఉత్తర భారతం రంగుల హరివిల్లుగా మారింది. కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు వేడుకల్లో పాల్గొన్నారు.**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రవ్యాప్తంగా హెూలీ సంబురాలు అంబరాన్ని తాకాయి. చిన్నా పెద్దా రంగులు చల్లుకుంటూ సందడి చే శారు. పలు చోట్ల కామదహన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి పలు ప్రాంతాల్లో యువకులు కేరితలు కొడుతూ హెూ లీ వేడుకలను చేసుకున్నారు. యువత బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ సంబురాల్లో మునిగి తేలిపోయారు.చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ బయటికి వచ్చి హెూలీ సెలెబ్రేషన్స్ లో పాల్గొనడంతో నిత్యం ట్రాఫిక్ తో నిండిపోయే హైదరాబాద్ రోడ్లు శుక్రవారం హెూలీ రంగులతో కలర్ ఫుల్ గా మారాయి. పలు ప్రాంతాల్లో హెూలీ

మిగతా 6లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-03-2025
2

## వ్యక్తిగత విషయాలలో అడ్డుగా ఉందని తల్లిని హతమార్చిన కూతురు, అల్లుడు

**నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసిన పోలీసులు**

**వివరాలు వెల్లడించిన నార్త్ రూరల్ సిఐ బి. శ్రీనివాస్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

వ్యక్తిగత విషయాల్లో తల్లి అడ్డుగా ఉందని తన కూతురు, అల్లుడు కలిసి ఆ వృద్ధురాలిని హతమార్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో హంతకులను పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ బి. శ్రీనివాస్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వివరాల్లో... నిజామాబాద్ నగరంలోని నాగారంలో గల 300 క్వార్టర్స్ కు చెందిన మృతురాలు విజయలక్ష్మి గత నాలుగు సంవత్సరాలుగా కూతురు ఇంట్లో ఉంటున్న తల్లిని తమ ఇంటి విషయాలలో జోక్యం చేసుకుంటు తమకు ఇబ్బందిగా మారిందని, అన్నింటికీ అడ్డుగా వస్తుందని భావించిన కూతురు, అల్లుడు ఎలాగైనా ఆమె అడ్డు తొలగించుకోవాలని భావించారు. ఈ నేపథ్యంలో ఈనె ల12న రాత్రి సమయంలో ఆమె ముఖంపై తలగడదిండుతో నొక్కి గొంతును చేతులతో పిసికి మర్డర్ చేసిన కూతురు సౌందర్య, అల్లుడు రమేష్ ను ఈనెల 14న ఉదయం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ వివరించారు. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న నార్త్ రూరల్ సీఐ బి. శ్రీనివాసు టౌన్-5 ఎస్ఐ ఎం. గంగాదర్ ను నిజామాబాద్ ఏసిపి అందించారు.

## పోలీస్ కస్టడీలో అలకుంట సంపత్ మృతి

- మృతికి కారణమైన పోలలీసులపై హత్య కేసు నమోదు చేయాలి
- కుటుంబానికి 50 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ఒకరికి ఉద్యోగం కల్పించాలి
- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, వడ్డెర సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసుల కస్టడీలో మృతికి కారణమైన పోలీసులపై హత్యా నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ ( బహుజన కమ్యూనిస్టు) బిఎల్పీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ వడ్డెర జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా అంతర్గాం గ్రామానికి చెందిన అలకుంట సంపత్ గల్ఫ్ దేశాలకు మ్యాన్ పవర్ సప్లై లైసెన్స్ తో కొంత మంది వ్యక్తులకు గల్ఫ్ దేశాలకు పంపారని, వారికి గల్ఫ్ లో సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదని సంపత్ పై నిజామాబాద్ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు పిర్యాదు చేస్తే సంపత్ ను అరెస్టు చేసి రిమాండ్ చేసిన పోలీసులు మళ్లీ కోర్టు ద్వారా కస్టడీకి తిసుకోని తీవ్రంగా మానసిక, భౌతికంగా హింసించడం వల్లే సంపత్ మృతి చెందారని బంధువులు చెస్తున్న ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత పోలీస్ అధికారులను డిస్మిస్ చేసి హత్య నేరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. సంపత్ కుటుంబ సభ్యులకు యాభై లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర యువజన సంఘం రాష్ట్ర నాయకులు సాయి కుమార్, మృతుడి ఇద్దరు భార్యలు, తల్లి, పెద్దపల్లి జిల్లా వడ్డెర సంఘం నాయకులు శంకర్, రాజు, పరుశురాం, కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సిపిఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు,కార్మికులు నగరంలో రసాయన రంగులకు తావివ్వకుండా గులాలు చల్లుకుంటూ ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా హెూలీ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ,జిల్లా ప్రజలకు,కార్మికులకు,అధికారులకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయన్న,రవి,సాయి నిఖిల్, నాగరాజు, బబ్లు, రాజు, గంగాధర్,సమీర్,యాదవ్,సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు శుక్రవారం రోజున హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం నాడు రాత్రి కామునికి ప్రత్యేక పూజలు చేసి భాజా భజంత్రీలతో కామ దహనం చేశారు ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు రంగులు చల్లుకుంటూ హెూలీ పండగ యొక్క ప్రత్యేకతను చాటుకున్నారు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# నేత్రదానంతో మరొకరికి చూపును కల్పించవచ్చును

**జీదుల రాయమల్లు నేత్రాలు సజీవం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





నేత్రదానంతో మరొకరికి చూపును ప్రసాదించవచ్చునని, మానవతా వాది జీదుల రాయమల్లు నేత్రాలు సజీవం అని సోపతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు భీం పుత్ర శ్రీనివాస్, రహీం బ్లడ్ అర్గనైజర్ అధ్యక్షులు అబ్దుల్ రహీం,అవయవ దాతలు, శరీర దాతల సంఘం సభ్యులు బాబ్జీ, సంజీవ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకుడు దూలం శ్రీనివాస్ లు తెలిపారు. పట్టణంలోని మొదటి జోన్ కు చెందిన జీదుల రాయమల్లు గురువారం మృతిచెందడంతో ఆయన కోరిక ఆయన కుమారుడు జీదుల దామోదర్, కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. గురువారం ఎల్వి ప్రసాద్ వైద్యులు డాక్టర్ కిషోర్ నేతృత్వంలో ఎంజీఎం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రదీప్ రాయమల్లు నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా సోపతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు భీం పుత్ర శ్రీనివాస్,రహీం బ్లడ్ అర్గనైజర్ అధ్యక్షులు అబ్దుల్ రహీం, అవయవ దాతలు, శరీర దాతల సంఘం సభ్యులు బాబ్జీ, సంజీవ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాయమల్లు బతికున్న రోజుల్లో ఉన్నంతలో నలుగురికి సాయపడే మానవతావాది అని, మరణించిన అనంతరం సైతం నలుగురికి ఉపయోగ పడాలనే తపన పడేవాడని, తన నేత్రాలు దానం చేయాలని తన కొడుకు దామోదర్కు ఉండే వాడన్నారు. అకస్మాత్తుగా గురువారం రాయమల్లు మరణించగా,నేత్రాలను వారి కుటుంబ సభ్యులు దానం చేశారని తెలిపారు. రాయమల్లు రెండు కళ్ళతో ఇద్దరు మను షులకు కంటి చూపు వస్తుందని, ఆయన పోతూ పోతూ ఎవరు చేయ నంతా గొప్ప సహాయం చేస్తూ, రెండు కుటుంబాల్లో ఉన్నటువంటి కళ్ళు లేని వారికి ప్రపంచాన్ని చూసే కల్పిం చారని కొని యాడారు. మరణా నంతరం మట్టిలో కలిసే అవయవాలు దానం చేయడంతో ఎందరికో ప్రాణ దీక్ష పెట్ట వచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా రాయమల్లు కోరిక మేరకు ఆయన నేత్రాలను దానం చేసి, ఇద్దరి అందులకు కంటి చూపును కల్పించే కర్తవ్యాన్ని నెరవేర్చిన కొడుకు జీదుల దామోదర్ ను పలువురు అభినందించారు. ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్,భూపతిరెడ్డి, శంకర్, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# కస్టోడియల్ డెత్పై సమగ్రంగా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిన్న అర్ధరాత్రి చనిపోయిన కస్టోడియల్ డెత్ చెందిన సంపత్ మృతిపై సమగ్రంగా సిట్టింగ్ జడ్జితో న్యాయవిచరణ జరిపి చట్టమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విచారణ పేరుతో పోలీసులు తీవ్రంగా కొట్టడం వల్లనే సంపత్ అనే వ్యక్తి చనిపోవడం ఒకవేళ అతను ఏదైనా నేరం చేస్తే చట్టపరమైనన చర్యలు తీసుకోవాలే తప్ప తీవ్రంగా కొట్టడం సరైనది కాదని,రాష్ట్ర ప్రభుత్వం ఎవడో గ్యారెంటీగా ప్రజాస్వామిక హక్కులను కాపాడుతామని చెప్పి పోలీసులకు ఇష్టారీతిన అధికారాలు ఇస్తున్నారని ఆరోపించారు. ఘటనకు సంబంధించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,మృతునికి నలుగురు చిన్న పిల్లలు ఉన్నారని,వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనాన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి జి.రమేష్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, న్యూడె మోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందూరు తిరుమల ఆలయంలో వైభవంగా వసంతోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

హెూళి పౌర్ణమి సందర్భంగా ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రం నర్సింగపల్లిలో వసంతోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారికి నవ కలశ పూరాభిషేకం చేసారు. అనంతరం ఆలయ గోశాలలో జన్మించిన దూడకు రంగులు పూసి వసంతో త్సవాన్ని మొదలుపెట్టారు. స్వామి వారికి చేసిన అభిషేకం ద్వారా వచ్చిన పాదోదకాన్ని, గోగు పూలతో తయారు చేసిన రంగులను ఒకరి పై ఒకరు చల్లుకొని ఆనందంగా హెూళి వేడు కలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త నర్సింహారెడ్డితో పాటు ఆలయ అర్చక స్వాములు రోహిత్ కుమారాచార్య, శ్రీధరాచార్య, విజయ్ స్వామి పాల్గొన్నారు. వీరితో పాటు నరాల సుధాకర్, నర్సారెడ్డి, శ్రీనివాస్, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు కార్యదర్శిని సన్మానించిన పెన్షనర్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జాతీయ పసుపు బోర్డు కార్యదర్శి ఐఏఎస్ అధికారిణి భవానిశ్రీ నిజామాబాద్ కు మొట్టమొదటి సారిగా అధికారిక పర్యటనకు వచ్చిన సందర్భంగా తెలంగాణా ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ పసుపు రైతుల చిరకాల కోరిక,రైతుల ఆకాంక్షకు అనుగుణంగా జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి పసుపుకు కనీస మద్దతు ధర కల్పించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సెక్రటరీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కే.రామ్మోహన్ రావు,ఈవియల్ నారాయణ,ఎస్. ప్రసాదరావు, లక్ష్మీ నారాయణ,లావు వీరయ్య,డి.చక్రపాణి హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ హైదరాబాద్ ఉన్నారు.

## తుంగతుర్తిలో 16న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ఏబిసిడి వర్గీకరణ కులగనన చేసిన రేవంత్ రెడ్డి ధన్యవాదాలు**

**డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట



తుంగతుర్తి మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాం ఆవరణలో భారీ బహిరంగ సభ జరగనుందని దానిని విజయవంతం చేయాలని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏబిసిడి వర్గీకరణ,బీసీ కుల గణన కు అనుకూలంగా తీర్మానం చేపట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి, తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి భారీ నీటి పారుదల, పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని నిర్ణయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,డిసిసిబి డైరెక్టర్,సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న (బి.ఎన్), రాష్ట్ర ఎన్ఎస్ యుఐ కాంగ్రెస్ నాయకులు కొమ్ము జోహార్,మద్దిరాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు, నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిబాబు,తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పల రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, మండల కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్, మిరియాల నాగయ్య, బొంకురి జలంధర్, దాసరి శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్-3 ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)..



వివరాలు పొందుపరుస్తామని స్పష్టం చేసింది. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 17న, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 19న ప్రకటించనున్నారు.

**అతి తక్కువ సమయంలోనే ఫలితాలు : టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం**

అతి తక్కువ సమయంలోనే ఎలాంటి తప్పులు లేకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేశామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని కమిషన్ ఇచ్చిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరాదు. ఈసారి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్-1 ఫలితాలు విడుదల చేశామని వెల్లడించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు నిర్వహించిన పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 17న, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ పరీక్షల తుది ఫలితాలను ఈ నెల 19న ప్రకటించనున్నట్లు తెలిపారు. గ్రూప్ 3 ఫలితాల విడుదల సందర్భంగా అతి తక్కువ సమయంలోనే ఎలాంటి తప్పులు లేకుండా గ్రూప్స్ ఫలితాలు విడుదల చేశామన్నారు. అభ్యర్థులు ఆత్మవిశ్వాసంతో ఉ ండాలని కమిషన్ ఇచ్చిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు.

TIMES OF VARTHA (15-03-2025)_times of varha main (13-2).qxd 3/15/2025 6:24 AM Page 3



# హెూలీ పండుగ జీవితాలను రంగులమయం చేయాలి

**రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్, డిఐజి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



హెూలీ పండుగ వేడుకలతో ప్రతి ఒక్కరు కుటుంబంలో సంతోషాలు వెల్లివిరియాలని, ఈ హెూలీ పండుగ అందరి జీవితాలను రంగుల మయం చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపీఎస్, డీఐజీ ఆకాంక్షించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ముందుగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ కు రంగులతో హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిపి ప్రతి ఒక్కరిపై రంగులు చల్లి, హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ పండుగ వేడుకల్లో భాగంగా కమీషనర్ తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఆనందంగా నృత్యాలు చేస్తూ, పిల్లలకు, పోలీస్ సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేస్తూ,హెూలీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,గోదావరిఖని ఏసిపి ఎం రమేష్,ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్లు,ఆర్ఐ లు, సిసి హరీష్,ఎస్ఐ,ఆర్ ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ పూట విషాదం..వాగులోపడి రైతు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రైతు ప్రమాదవషత్తు బాగులోపడి పండుగ పూట విషాద ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ ఐ రాజశేజర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. మాక్లూర్ మండలం పోలిస్టేషన్ పరిధి గుంజలి గ్రామానికి చెందిన గోపు భోజన్న (50 సం )అనే రైతు తన పొలానికి నీరు అందించాలని, వాగులో పైప్ బిగించటానికి వెళ్లి, ప్రమాద వాషాత్తు నీట మునిగి మృతి చెందాడని, మృతు ని భార్య లక్ష్మి పిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి దర్యాప్తు చెందుతున్నామని ఎస్ ఐ రాజా శేఖర్ తెలిపారు.మృతునికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు అరుణ్, భార్యలక్ష్మి ఉన్నారు. పిల్లలందరికి పెల్లిల్లు జరుగగా, కుమారుడు బతుకు దేరివుకోసం దుబాయ్ దేశం వెళ్లారు.

## బీఆర్ఎస్ కార్యాలయంలో హెూలీ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ





భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయ ప్రాంగణంలో హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ పండగ సందర్భంగా జిల్లా నాయకులందరూ ఎంతో కోలాహలంగా, ఉత్సాహంగా, ఆనందంగా, అంగరంగ వైభ వంగా ఒకరిపైన ఒకరు రంగులు చల్లు కుంటూ రాబోయే అన్నీ ఎన్నికలలో మా పార్టీదే హవా అంటూ సంబురాలు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కొత్తూరు లక్ష్మారెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, కరిపె రాజు, తెలంగాణ శంకర్, అగ్గు సంతోష్, మీసాల శంకర్, చింతకాయల రాజు, రమేష్, సంతోష్, కుమార్, సాధిక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోవింద వనమాల క్షేత్రంలో హెూలీ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్





హెూళి పౌర్ణమి సందర్భంగా మోపాల్ మండలం నర్సింగ్ పల్లి లోని ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో హెూలీ పండుగ సంబరాలు వైభవంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ముందుగా ఆలయ గోశాలలో జన్మించిన దూడకు రంగులు పూసి వసంతోత్సవాన్ని మొదలుపెట్టారు. స్వామి వారికి చేసిన అభిషేకం ద్వారా వచ్చిన పాదో దకాన్ని, గోగు పూలతో తయారు చేసిన రంగులను ఒకరి పై ఒకరు చల్లుకొని ఆనందంగా హెూళి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త నర్సింహా రెడ్డి తో పాటు ఆలయ అర్చక స్వాములు రోహిత్ కుమారాచార్య, శ్రీధరాచార్య, విజయ్ స్వామి, నరాల సుధాకర్, నర్సారెడ్డి, శ్రీనివాస్, నవీన్, ప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల జిల్లా కార్యాలయంలో ఘనంగా హెూలీ సంబరాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నిజామాబాద్ ఉభయ జిల్లాల జూనియర్ అంబేద్కర్ బంగారు సాయిలు గృహానికి వెళ్లి ఆయనకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి పండగ సంబరాలను ఆయనతో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బంగారు సాయిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలందరు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో జరుపుకున్న ఈ సంబరాల్లో జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభంజన్, నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్, నిజామాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమమొరం తరలింపును అడ్డుకొన్న గ్రామస్తులు

**గ్రామంలో టిప్పర్ల నిలిపివేత...**

**స్పందించని రెవిన్యూ అధికారులు...**

**అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అనుమతులు లేకపోవడమే కాకుండా సెలవు రోజుల్లో సైతం మొరం తరలిస్తున్నారని, మొరంటిప్పర్ల వల్ల తమ గ్రామంలోని రోడ్లన్నీ పాడవుతున్నాయని ఆరోపిస్తూ వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు మొరం టిప్పర్లను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామ శివారులో నుండి మొరంతో టిప్పర్ల ద్వారా గ్రామంలో నుండి వెలుతుండడంతో గ్రామంలో రోడ్లు పాడవుతున్నాయని పలువురు గ్రామస్తులు మొరం టిప్పర్లను అడ్డుకుని నిలిపివేశారు. తమ గ్రామం శివారులో మొరం రవాణాకు అనుమతి లేకున్నా హెూలీ పండగ రోజు సెలవుదినమైనా మొరం తరలింపు మాత్రం ఆగడం లేదు. సెలవు దినం కావడంతో రెవెన్యూ అధికారులు ఉండరనే అక్రమంగా మొరం రవాణ చేస్తున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు..శనివారానికి రెవెన్యూ అధికారుల నుండి అనుమతి తీసుకొని శుక్రవారం నుండే మొరం రవాణా ప్రారంబించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఈవిషయమై గ్రామస్తులు మండల తహసీల్దార్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రయత్నించగా తహసీల్దార్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వుండడంతో అక్రమ మొరం తరలింపులో అధికారుల వైఖరిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతోనే దర్జాగా మొరం అక్రమ తవ్వకాలు,రవాణా జరుగుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా సంబంధిత రెవిన్యూ, మైన్స్ శాఖ, రవాణా శాఖ అధికారులు అక్రమ మొరం రవాణాపై ఉక్కుపాదం మోపాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## లూకిమియా వ్యాధితో నిఖిలేష్‌కు చికిత్స

**రూ.10వేల ఆర్థిక సాయం అందజేసిన రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా లోని వేల్పూర్ మండలం పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన ముస్కు నిఖిలేష్ అరుదైన ఎం పి ఏ ఎల్ వ్యాధితో చికిత్స పొందుతున్నాడు.ముస్కు నవీన్ కుమారుడు ముస్కు నికిలేష్ 10 సంవత్సరాల వయస్సు.ముస్కు నిఖిలేష్ గత కొన్ని నెలలుగా మిక్స్డ్ ఫీనోటైప్ ఆక్యుట్ లూకీమియా ( ఎం పి ఏ ఎల్ ) వ్యాధితో బాధపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని యశోదా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నిఖిలేష్ చికిత్స కోసం ఇప్పటి వరకు వారి తల్లితండ్రులు సుమారు రూ. 12 లక్షల వరకు ఖర్చు చేసారని కరుణాకర్ రెడ్డి తెలిపారు. కానీ అతనికి చికిత్స కోసం రూ.60లక్షలు అవసరం ఉందనే విషయం తెలిసిన ప్రముఖ దిన పత్రిక మేనేజింగ్ డైరెక్టర్, రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి హైదరాబాదులోని హైటెక్ సిటీ లో గల యశోదా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నిఖిలేష్ ను కలిసి వారి తల్లితండ్రులకు తనవంతు సహాయంగా రూ.10వేలు అందజేశారు. ఈ నిరుపేద కుటుంబం కోసం ప్రతి ఒక్కరూ ఎంతో కొంత తోచిన సహాయం అందించాలని కరుణాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పత్రిక ఎడిటర్ గుర్రం పాపిరెడ్డి పాల్గోన్నారు. యశోదా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ముస్కు నిఖిలేష్ కు చికిత్స కోసం సహాయ సహకారాలు అందించదల్చినవారు 9494719197 ఈ ఫోన్ నెంబర్ కు సంప్రదించి సహాయం చేయగలరని కుటుంబం తరపున కోరారు.

## గాయత్రి మాత కాలనీలో ఘనంగా హెూలీ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీ గాయత్రి మాత కాలనీలో శుక్రవారం కాలనీ వాసులు హెూలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు బ్యాండ్ వాయిద్యాలతో, ఆనందంతో నృత్యాలు వేస్తూ, చిన్న, పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ, ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ, ఈ హెూలీ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సంతోషాలు, వెల్లువిరియాలని, ఈ హెూలీ పండుగ జీవితంలో రంగులమయం చేయాలని ఆకాంక్షించారు. హెూలీ వేడుకల్లో భాగంగా కాలనీవాసులు కుటుంబ సమేతంగా బతుకమ్మ చౌరస్తా నుండి రంగులు చల్లుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ, ఆనందం పండుగ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జక్కుల రాజు, ప్రధాన కార్యదర్శి రాజానదం, కోశాధికారి కోరే రమేష్,సభ్యులు, కాలనీ వాసులు వెంకటేష్,శ్రీనివాస్,మల్లేష్, సురేష్ రామ్,రంజిత్,మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

## పోలీసులు ఆంక్షలు విధించిన ఆగని పిడిగుద్దులాట..

**హున్సాలో యధావిధిగా కొనసాగిన పిడిగుద్దులాట**

**వందేండ్లకు పైగా ఆనవాయితీగా జరుపుకుంటున్నాం...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండలంలోని హున్సా గ్రామంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న పిడిగుద్దులాట ఆనవాయితీ ప్రకారం ఈ ఏడాది సైతం ప్రశాంతంగా కొనసాగింది. గురువారం రాత్రి అత్యంత భక్తి శ్రద్దలతో కామదహనం కార్యక్రమం నిర్వహించి శుక్రవారం హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మల్లయోధులతో కుస్తీ పోటీలు నిర్వహించారు. సాయంత్రం గ్రామ నడి బొడ్డులోని హనుమాన్ మందిరం వద్ద పిడిగుద్దులాట ఆడేందుకు ఏర్పాటు చేసిన స్థలం వద్దకు గ్రామస్తులు తరలివచ్చారు. అక్కడ పాతి పెట్టిన మూడు కర్రలకు కట్టిన తాడును ఒక చేతితో పట్టుకుని, మరో చేతితో చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరి నొకరు 5 నిమిషాలు పిడిగుద్దులాట వర్షం కురిపించారు. ఇన్ని సంవత్సరాలుగా పిడి గుద్దులాట కొనసాగిస్తున్న ఎవరికి పెద్ద గాయాలు కావని గ్రామ పెద్దలు తెలిపారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనవాయితీని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పిడిగుద్దులాట వల్ల పిల్ల, పాపలతో, పాడి పంటలతో సంతోషంగా ఉంటామని గ్రామస్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. పిడిగుద్దులాట కార్యక్రమాన్ని చూడటానికి చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. పిడి గుద్దులాటకు ముందుగా గ్రామ పెద్దలు భాజా భజంత్రీలతో పిడిగుద్దులాట స్థలానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు.

## బాన్సువాడ డివిజన్ పరిధిలో ఘనంగా కామ దహనం మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

హెూలీ పండుగకు ఒక రోజు ముందు మార్మూలా గ్రామీణ ప్రాంతం మొదలుకొని పట్టణాల వరకు కామ దహనం కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. దీంట్లో భాగంగా గురువారం గ్రామ గ్రామాన కామ దహనం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన బీర్కూర్ పిఎస్ఆర్ రెండు పడక గదుల్లో ఈ కామ దహన కార్యక్రమం ఎంతో ఉల్లాసమైన, ఉత్సవ వాతావరణంలో చిన్నారుల కేరింతల మధ్య కామ దహనం నిర్వహించారు.హెూలీ అనేది వసంత రుతువును స్వాగతించే పండుగ... శీతాకాలపు నీలిమంటలు తొలగిపోయే రోజు... చెడుపై మంచి గెలిచిన సందర్భంగా ప్రత్యేకంగా మనము ఈ పండుగను నిర్వహించుకుంటాము. హెూలీకి ఒకరోజు ముందే కామ దహనం చేయడం అంటే చెడును అగ్నిలో వేసి కాల్చేస్తారని అర్థం. హెూలీ రోజు అంతా చల్లుకునేది కేవలం రంగులు మాత్రమే కాదు...అనురాగం, ఆప్యాయతలు కలగలపిన పన్నీటి జల్లులు...హరివిల్లులాంటి హెూలీ రంగులు అలుపెరగని సంబరాలు...ప్రతి ఒక్కరి జీవితాల్లో నింపాలి సంతోషాల మధ్య మధ్య. ఈ పండుగను జరుపుకుంటారు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో గురువారం రాత్రి కామ దహన కార్యక్రమం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు.బీర్కూర్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనిలో మాజీ ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు అవారి గంగారం , మాజీ ఎంపీపీ తిలకేశ్వారి రఘు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యమ పెద్ద రాములు కామదహన కార్యక్రమంలో పూజ కార్యక్రమం నిర్వహించి, కామ దహన కార్యక్రమం పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుధాకర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు యాట సుశీల వీరేశం, అరిగే నర్సింలు, మాజీ వార్డు సభ్యులు మేకల రాములు, చందర్, గొల్ల సాయిలు, జకొర సాయిలు, బొంబాయి రాములు, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-03-2025


# ఘనంగా హోలీ పండుగ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాలలో శుక్రవారం రంగుల పండుగ హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే చిన్న, పెద్ద లేకుండా మహిళలు సైతం ఉత్సాహంగా హోలీ వేడుకలో పాల్గొంటూ,రంగులు చల్లుకుంటూ, ఎంతో ఆనందోత్సాహాలతో హోలీ పండుగను నిర్వహించుకున్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన సముదాయ ఆవరణంలో నిర్వహించిన హోలీ వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ముఖ్య అతిథిగా హాజరై, కలెక్టరేట్ కార్యాలయం, జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందితో కలిసి హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోలీ వేడుకల్లో భాగంగా ఒక్కరిపై ఒక్కరు రంగులు చల్లుకుంటూ, ఎంతో ఉల్లాసంగా,ఆనందంగా పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ధనిక బీద లాంటి ఎలాంటి భేషజాలు లేకుండా అందరూ కలిసి చేసుకునే పండుగ హోలీ పండుగ అని,చెడు పై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా హోలీ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

## చింతకానిలో ఘనంగా హోలీ సంబురాలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం కిలారు మనోహర్ యూత్ ఆధ్వర్యంలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.మొదటగా శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవాలయం మాజీ చైర్మన్ మరియు మాజీ సాగు నీటి సంఘం అధ్యక్షులు జగన్మోహన్రావు మరియు చింతకాని మాజీ సర్పంచ్ సరోజినీ ఆధ్వర్యంలో జండా ఊపి హోలీ పండుగ ర్యాలీని ప్రారంభించారు చింతకాని గ్రామంలో ని ప్రజలందరూ ఈ ర్యాలీలో పాల్గొని సంతోషంతో ఒకరి నొకరు రంగులు పూసుకొని హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మనోహర్ బాబు,కిలారు వేణుగోపాల్, చింతకాని గ్రామ పెద్దలు బండి వెంకటేశ్వర్లు,వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ మెకనబోయిన రాంబాబు,రహ మతుల్లా, వెన్నబోయిన రాజు,మైబు,శంషుద్దీన్,రామకృష్ణ,నాగేశ్వరావు,మొదలైన వారు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ గజగిరి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణం సందర్భంగా కబడ్డీ పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

శ్రీ శ్రీ గజగిరి లక్ష్మీ నరసింహస్వామి (స్వయంభు పానకాల స్వామి) కళ్యాణం సందర్భంగా కమిటీ సభ్యులు కబడ్డీ పోటీలను నిర్వహించారు . ఈ సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు వారితో కబడ్డీ పోటీలో పాల్గొని తిలకించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు నారపోగు యాకోబు, సీతంపేట గ్రామ మాజీ సర్పంచులు నారపోగు కొండలరావు, ఆళ్ల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, మణికల వెంకయ్య,బూర వీరబాబు నర్సింగుల బిక్షం, కంచర్ల సైదులు, ఆవుల బాబు, హుస్సేన్, పాండురంగ చారి, తదితరులు పాల్గొన్నారు.

# పలుగ్రామాల్లో ఘనంగా హోలీ పండగ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



హోలీ పండుగ పురస్కరించుకొని రెండోరోజు సార్గమ్మ లేని గ్రామలైన ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగల్పాహాడ్, కుర్నపల్లి, వడ్డేపల్లి, ధర్మారం, బాపూనగర్, ఎమ్మెస్సీ ఫారం, ఠాణాకలాన్, ఏఆర్పీ క్యాంప్,అంబం,తదితర గ్రామాల్లో శుక్రవారం హోలీ పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గురువారం కామదహణం నిర్వహించగా శుక్రవారం యువత, చిన్నా, పెద్దహోలీ పండగను రంగులు జల్లుకొని ఉత్సాహంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా యువకులు చిన్నారులు పోటీపడి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పోటీపడ్డారు.అలాగే కుర్నాపల్లి గ్రామంలో హోలీ పండుగ రోజు ఒక ప్రత్యేకత ఉంటుంది.ఈగ్రామంలో గ్రామప్రధాన కూడలిలో ఉమా మహేశ్వర ఆలయం వద్ద 90కిలోల బరువుండే బండరాళ్ల గుండ్లను ఎత్తే పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ మేరకు పలువురు యువకులు ఆ గుండ్లను ఎత్తేందుకు పోటీపడ్డారు. గుండ్లను ఎత్తిన యువకులను గ్రామ పెద్దలు అభినందించారు.ఉదయం నుండి రంగులు జల్లుకొని ఆనందంగా గడిపిన ప్రజలు, యువకులు గ్రామ శివార్లలో బోర్ల వద్ద కెనాల్ లలో,చెరువులలో స్నానాలు ఆచరించారు.

## రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు కట్టపై వాకర్స్ రీడింగ్ ఆవరణంలో శుక్రవారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్ సభ్యులు ఒకరిపై ఒకరు ఆప్యాయత, అనురాగంతో హోలీ రంగులు చల్లుకొని, హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆకుల సత్తన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, ప్రధాన కార్యదర్శి పుప్పిరెడ్డి రాంరెడ్డి, ఎం రాజేందర్ రెడ్డి, వోజ్జల మనోహర్, ప్రభాకర్, భాస్కర్ రావు, రమణ, మల్లేష్, శ్రీరామారావు, సత్యనారాయణరెడ్డి లు పాల్గొన్నారు.వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో.జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని, హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, ధనిక, బీద, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగ హోలీ పండుగ అని తెలిపారు. ఈ హోలీ పండుగ అందరి జీవితాలను రంగులమయం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





మాజీ మంత్రి, బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి విఠల్ రావు ఆధ్వర్యంలో వేముల ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ నూడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కొత్తూరు లక్ష్మారెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు,నవేద్ ఇక్బాల్, కరిపె రాజు, తెలంగాణ శంకర్, అగ్గు సంతోష్, మీసాల శంకర్,చింతకాయల రాజు,రమేష్,సంతోష్ కుమార్,సాధిక్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జి దేవేందర్, ఏరియా ఎస్ఓటు జీఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఇతర సింగరేణి ఉన్నత అధికారులను కలిసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు, అధికారులకు,ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ధనిక బీద, చిన్న పెద్ద లాంటి ఎలాంటి భేషజాలు లేకుండా అందరూ కలిసి చేసుకునే పండుగ హోలీ పండుగ అని,చెడు పై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా హోలీ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. హోలీ పండుగ కార్మికులు,అధికారులు, ప్రజలందరి జీవితాలను రంగులమయం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా కమిటీలో పలువురికి చోటు

### జిల్లా కార్యదర్శి సంకె రవి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సిపిఎం జిల్లా కమిటీలో పలువురికి చోటు కల్పించడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సిపిఎం నేత ఎర్మ పున్నం అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర పైళ్ల ఆశయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీలో పలువురికి చోటు కల్పించినట్లు తెలిపారు.జిల్లాలోని చెన్నూరు కేంద్రంగా గత అనేక సంవత్స రాలుగా ప్రజా సమస్యలపై పనిచేస్తూ, పేదలకు ఇండ్ల స్థలాలు, రైతుల,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలు పోరాటలు చేస్తున్న బోడెంకి చందు ను పార్టీ జిల్లా కార్య దర్శి వర్గంలోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఆదివాసి సమస్యలపై పలు పోరాటాల్లో కీలకపాత్ర పోషిస్తున్న మరుమల మల్లేశ్వరిని నూతనంగా జిల్లా కమిటీ తీసుకోవడం జరిగిందన్నారు.

## డిగ్రీ ఫలితాలలో శ్రీహర్ష విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన కళాశాల చైర్మన్ పల్లె భూమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ కళాశాలలో ఇటీవల వెలువడిన 1,3,5 సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో కల శ్రీహర్ష డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి,మంచి జిపిఎస్ సాధించారు. గురువారం కళాశాల ఆవరణ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వెలువడిన పరీక్ష ఫలితాలలో సైన్స్ అండ్ కామర్స్ విభాగంలో 9 జీపీఏ పైనా పాయింట్లు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డిగ్రీ విద్యతో ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చునని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి డిగ్రీ పట్టా పొందాలన్నారు. శ్రీ హర్ష కళాశాలలో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా టాస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనితో పలు ప్రైవేట్ సంస్థలో సైతం ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అనిత మాట్లాడుతూ, కళాశాలలో చదువుతున్న విద్యార్థులను అన్ని రంగాల ప్రోత్సహిస్తున్నామని, కళాశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలో బీదరికంతో బాధపడుతూ అంత్యక్రియలు సైతం చేయలేక నిస్సహాయ స్థితిలో ఉన్న పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ మరోమారు తన మానవతాన్ని చాటుకుంది. ఇటీవల అంగడి బజార్ ప్రాంతంలో జరిగిన హత్యాయత్నంలో గాయపడిన రాంబాయి అనే మహిళ మృతిచెందగా దహన సంస్కారాలకు నిర్వహించిన దుస్థితిలో ఉన్న బీద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన 8వేల రూపాయల విరాళాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేము సైతం అధ్యక్షుడు బూబత్తుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు సోమయ్య, అక్కెపెల్లి జనార్ధన్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (15-03-2025)_times of varha main (13-2).qxd 3/15/2025 6:24 AM Page 5



# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఈనెల. 17 18 తేదీలలో జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే మహా ధర్నా జయప్రదం చేయండి. సిఐటియు. పిలుపు...**



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు. కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముందు 48 గంటల ధర్నా. మరియు వంట వార్పు కార్యక్రమాన్ని. కామారెడ్డి జిల్లాలోని. అంగన్వాడీ టీచర్స్ మినీ టీచర్స్. అండ్ హెల్పర్స్ ప్రతి ఒక్కరూ. అంగన్వాడి సెంటర్స్ మొత్తం బంద్ పెట్టి మహాధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్క టీచర్ హెల్త్ పాల్గొనాలని. అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. వి. సురేష్. ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు. మంత్రులకు అనేక సందర్భాలలో వినతి పత్రాలు ఇచ్చిన కానీ ప్రభుత్వం స్పందించట్లేదు అందుకే అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కమిటీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు 48. గంటల ధర్నా వంటవారపు కార్యక్రమం నిర్వహించ దానికి పిలుపునిచ్చింది. కావున రాష్ట్రప్రభుత్వం ఇ ఎ ్ ్ర ట ి ె్క ా నా అంగన్వాడీలకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ఎన్నికల ముందు ప్రభు త్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని. అంగ న్వాడి ఉద్యోగులు అందరినీ ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించి కనీస వేతనం. 26 వేల చెల్లిం చాలని. నూతన విద్యా విధానాన్ని అంగ న్వాడి కేంద్రాలలో అమలు చేసేనిర్ణయాన్నిఉపసం హరించు కోవాలని. పీఎం శ్రీ. పథకాన్ని. ప్రీ ప్రైమరీ స్కూల్ విధానాన్ని. అంగన్వాడీలో నిర్వహించే నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని. రిటైర్మెంట్ అయినా అంగన్వాడికి టీచర్లకు హెల్పర్లకు. ప్రభుత్వం ప్రకటించిన టీచర్ కి రెండు లక్షలు. హెల్పర్ కు లక్ష రూపాయలు బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్లకు. ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని. అంగన్వాడీలలో. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్య లక్ష్మి. నేను చార్జీలు పెంచాలి. పెండింగ్ లో ఉన్న. డి ఏ డి ఏ లను. వెంటనే విడుదల చేసి ఇవ్వాలని. అంగన్వాడీలకు సంబంధం లేని. ప్రభుత్వం వేరే వి ఇతర పనులకు. సర్వేలకు. మినహాయించాలని. అంగన్వాడి కేంద్రం భవనాలు. మంజూరు చేయాలని. ప్రతి అంగన్వాడి సెంటర్లలో. టాయిలెట్స్. విద్యుత్ సౌకర్యం కల్పించాలని. తదితర సమస్యలు పరిష్కరించాలని చేసే ఈ మహా ధర్నా కార్యక్రమంలో కామారెడ్డి జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని. అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. వి. సురేష్. ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

# 16 నుండి రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈనెల 16నుండి రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మారు పండగ ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు కౌండిన్య గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద ఆలయ వార్షికోత్సవ మారు పండగకు సంబందించిన కరపత్రాలను కౌండిన్య గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ. ఎడపల్లి మండల కేంద్రంలో గత సంవత్సరం క్రితం నూతన రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణం చేపట్టి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగిందని అన్నారు. ఆలయం నిర్మాణం జరిగి సంవత్సరం పూర్త యిన సందర్భంగా ఆలయంలో రేణుక ఎల్లమ్మ తల్లి మారు పండగ మహోత్సవాలు ఈనెల 16నుండి తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నామన్నారు. 16వ తేదీన పోచమ్మ బోనాలు, 17న ఉదయం పుట్టకు దని పోయడం, సాయంత్రం లంద దగ్గరకు పోవడం, రాత్రికి ఎల్లమ్మకు బోనాలు తీయడం జరుగుంతుందన్నారు. అలాగే 18న ఎల్లమ్మకు మైలలు తీయుట, బియ్యంసుంకు, లగ్గం నాగవెల్లితో పాటు గావు పట్టే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే 17,18 తేదీల్లో అన్నదానంచేపట్టడం జరుగుతుందని దీనికి గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఎల్లా గౌడ్, రవిగౌడ్, ప్రభాకర్ గౌడ్, అశోక్, మల్లగౌడ్, నటరాజ్ గౌడ్, నాగాగౌడ్, కళ్యాణ్ గౌడ్, పాల్గొన్నారు.

## నాలుగవ రోజుకు చేరిన నిరవధిక దీక్షలు.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ అధ్యక్షతన చింతకానిలో నిరవధిక దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర మాదిగ మాట్లాడుతూ లక్షల మంది సాక్షిగా రేవంత్ రెడ్డి మనస్సాక్షిగా నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాటను తప్పుతున్నాడని దుయ్యబట్టారు. ఉద్యోగ నియామకాల్లో ఆర్డినెన్స్ తెచ్చి అయినా సరే మాదిగ బిడ్డలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేస్తానని మాట ఇచ్చి, ఆ మాటకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడని, ఓ పక్క సమాజాన్ని నమ్మించే మాటలు చెబుతూనే ఇంకోపక్క స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ఎప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాట తప్పితే మాదిగ జాతికి ఉప కులాలకి శత్రువుగా మిగులుతారాని హెచ్చరించారు. ఈ దీక్షలో మండల అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ, మండల దక్కల హక్కుల సమితి మండల అధ్యక్షుడు అంతోని రమేష్ దక్కలి, ఎంఆర్పిఎస్ ప్రచార కార్యదర్శి కుక్కల దిలీప్ మాదిగ మరియు రాజశేఖర్, రవి, రేష్ పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి







గాంధారి మండల కేంద్రం లో పాటు గ్రామాల ప్రజలు శుక్రవారం రోజు హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ ప్రతేకతను చాటుకున్నారు. ఒకరికి పై ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాయితీ లాభన్ లంబాడిల సంప్రదాయ హెూలీ వేడుకలు ప్రతేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ వేడుకలు ప్రజల మధ్య ఐక్యత ను చాటి చెప్పాయి. చిన్న పెద్ద తేడా లేకుండా హెూలీ సంబరలో పాల్గొన్నారు. గ్రామలలో కోలాటం, సంస్కృతిక నృత్యలు, పాటలు పడుతూ హెూలీ పండుగను మండల ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## శ్రీ శ్రీ మార్కండేయ మందిర నిర్మాణంనికి విరాళం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీ మార్కండేయ మందిర నిర్మాణానికి తన వంతు సహకారంగా 25 116/. ఇరువైయిదువెలా ఒక వంద పదహారు. విరాళంగా పద్మశాలి సంఘ సభ్యులకు అందజేస్తున్న గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్స్ ఎం.పి.టి.సి తూర్పు రాజుగారు అలాగే, గుడి నిర్మాణానికి గౌరవనీయ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు గారి ద్వారా ప్రభుత్వం నుండి సహకారాన్ని పొందవచ్చునని సందర్భంగా ఆయన తెలిపారు. పద్మశాలి సంఘము సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఎస్ఆర్ ఫౌండేషన్ చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్

మృతుని కుటుంబానికి ఎస్ఆర్ ఫౌండేషన్ చేయూతను అందించింది. బిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన కొలుపుల రాజశేఖర్ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయాన్ని గ్రామ సొసైటీ చైర్మన్ రాజగౌడ్ ఎస్సార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విద్యావేత్త సుభాష్ రెడ్డి దృష్టికి తీసికెళ్లారు. తక్షణమే సుభాష్ రెడ్డి మృతిని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వాటిని స్థానిక ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పారు. ఎల్లవేళలా ఎస్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పెద్దమల్లారెడ్డి సొసైటీ చైర్మన్ రాజగౌడ్ మరియు ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## గిరిజన తండాలలో ఘనంగా హెూలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని దేవుని గుట్ట తాండలు గుడి కమిటీ చైర్మన్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం బంజారా సంస్కృతి హెూలీ లేగీ రూపంలో బంజారా డాన్స 14 మంది కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ ,నాయక్, కరుబరి, అందరూ పాల్గొన్నారు.

## మాక్లూర్‌లో హెూలీ సంబరాలు





టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

మాక్లూర్ లో రెండు రోజులుగా హెూలీ సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయ ప్రకారం, సార్గమ్మ దేవత ఉన్న గ్రామాలలో హెూలీ రోజుకంటే ఒకరోజు ముందే హెూలీ జరుపు కొంటారు. ఒకరోజుముందు నడివీధిలో కామదహనం చెసి మరుసటిరోజు హెూలీ జరుపు కొంటారు. మాక్లూర్ లో సార్గమ్మ దేవత ఇండటం వలన బుధవారం కామదహనం చేసి, గురువారం హెూలీ జరుపుకొన్నారు. సంప్రదాయప్రకారం విడిసి, బ్యారల్లో, రంగులు కపి ట్రాక్టర్ పై గ్రామప్రజలతో కలిసి విధులన్నీ తిరుగుతూ రంగులు చల్లుతూ, ఆనందంగా జరుపుకొన్నారు. యువకులు బలప్రదర్శన గుండులేపడం(బండా రాయిని చేతులతో ఎత్తి భుజాల మీదుగా వెనకకి పడవేయడం) చేశారు. చిన్నపెద్ద అని తేడాలేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుతు హెూలీ జరువు కొన్నారు. శుక్రవారం సార్గమ్మదేవత లేని గ్రామాలలో హెూలీ జరుకొన్నారు. యువత డిజే పాటలు పెట్టుకొని డాన్సులు చేశారు. యువతులు, బాలబాలికలు, రెండు రోజుల పాటు హెూలీ సంబరాలు ఆనందంగా జరుపుకొన్నారు,

## స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సీతంపేట గ్రామంలో వెంచేసి ఉన్నా శ్రీ శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి (స్వయంభు పానకాల స్వామి) కళ్యాణం సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ఆ దేవ దీవెనలతో, పాడి పంటలతో అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకున్న జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, సీతంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, పాండురంగా చారి, ఈవో రామ కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు పానకాలు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అంబటి శాంతయ్య, పూజారి వెంకటరమణా చార్యులు దర్శనం చేసుకున్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ సంబరాలు పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



కుటుంబ సభ్యులతో కలిసి హెూలీ సంబురాలు జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి బంజారాహిల్స్ లోని నివాసంలో తన మనుమలు రిషిక్ రెడ్డి, రుషాంక్ రెడ్డి లతో కలిసి హెూలి సంబురాలలో పాల్గొన్న పోచారం .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి జరుపుకునే హెూలీ పండుగ మన అందరి జీవితాల్లో కొత్త రంగులు నింపాలని, కామ దహనం చేసి, రంగులు చల్లుకుని, ఆనందం పంచుకుని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పోచారం. ఈ కార్యక్రమంలో పోచారం కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## బీర్కూర్లో హెూలీ పండుగ సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ లో హెూలీ పండుగ సంబరాలు పాలుపంచుకున్న బీర్కూర్ గంగపుత్ర సంఘం సభ్యులు నాయకులు. శుక్రవారం హెూలీ పండగ పురస్కరించుకొని బీర్కూర్ గంగపుత్ర సంఘం సభ్యులు గ్రామంలో హెూలీ పండగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ పండుగ సందర్భంగా పురస్కరించుకొని గంగపుత్ర యూత్ సీనియర్ నాయకులు నర్రా సాయిలు, చెవుల మైస బోయి, మిద్దింటి సంతోష్, లింగురం, రవి, పోచయ్య, సంతు, బీర్కూర్ . ఈ హెూలీ పండుగను గంగపుత్ర సభ్యులు అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

TIMES OF VARTHA (15-03-2025)_times of varha main (13-2).qxd 3/15/2025 6:24 AM Page 6



# హోలీ.. రంగులకేళీ

(మొదటి పేజీ తరువాయి)..

ఈవెంట్స్ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో యువత సందడి చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్న వారితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. వారి ఉత్సాహానికి సంగీతం ఇంకాస్త జోష్ పెంచింది. హుషారెత్తించే డీజే సాంగ్స్ స్టెప్పులతో హోరెత్తించారు. బేగంబజార్‌లో యూత్ హోలీ ఆడి చిందేశారు. రంగు జల్లుకుంటూ కేరింతలు కొట్టారు. ప్రతి గల్లీలో కుర్రకారు డీజే సాం గ్స్.. రెయిన్ డ్యాన్స్‌లతో ఉ ర్రూతలూగించారు. కూకట్‌పల్లిలో మస్త్ గ్రాండ్‌గా హోలీ పండుగ సెలబ్రేట్ చేసుకున్నారు. అమ్మాయిలు, అబ్బాయిలు మస్త్ ఎంజాయ్ చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నూ హోలీ సెలబ్రేషన్స్ నెక్స్ లెవల్‌లో జరిగాయి. ఆనందోత్సాహాల మధ్య ఉ స్మానియా విశ్వవిద్యా లయంలో హోలీ వేడుకలు జరిగాయి. ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన వేడుకల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. డిజె పాటలకు డ్యాన్స్‌లతో హోరెత్తించారు.

### 60 అంతస్తుల బిల్డింగ్ పై హోలీ సెలబ్రేషన్స్

ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో 60 అంతస్తుల బిల్డింగ్ పై హోలీ సె లబ్రేషన్స్ కి సంబందించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. హైదరాబాద్ లోని కోకాపేటలో ఉన్న



దక్షిణ భారతదేశం లోనే అత్యంత ఎత్తైన టవర్ ఎస్ఎఎ స్ క్రౌన్‌పై పై స్కై బ్లాస్ట్ హోలీ నిర్వహించారు నిర్వాహకులు. 60 అం తస్తుల భవనంపై నిర్వహించిన ఈ స్కై బ్లాస్ట్ ఆకాశానికి రంగు అద్దినట్లు ఉందంటూ నెటిజన్స్ కామెంట్ చేశారు. స్కై బ్లాస్ట్ హోలీలో రం గుల తుఫాన్, 360ఓ స్కై వ్యూ ప్రత్యేకంగా నిలిచాయి.

### మల్లారెడ్డి డ్యాన్స్

హోలీ పండుగ సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లిలో ఉన్న తన నివాసంలో పెద్ద ఎత్తున ఎంఎల్ఎ మల్లారెడ్డి సంబురాలు జరుపుకున్నారు. మల్కాజిగిరి ఎంఎల్ఎ రాజశేఖర్ రెడ్డిలు వారి కుటుంబ సభ్యులతోనూ, పిల్లలతోనూ కలిసి నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. హోలీ సందర్భంగా ఈసారి పోలీసులు కూడా చాలా అప్రమత్తమయ్యారు.. అందుకు కారణం రంజాన్ మాసంలో వచ్చే రెండో శుక్రవారం కూడా కావటమే. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయం ఘటన జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

## బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండగ...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని బీడీ వర్కర్స్ కాలనీలో శుక్రవారం హోలీ పండుగను బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సహితం బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో హోలీ పండుగను చిన్నా పెద్ద అందరూ కలిసి ఒకరినొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు ఒకరినొకరు పోసుకొని నృత్యాలు చేస్తూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు.

## హోలీ పండుగ సంబరాలు పాలుపంచుకున్న బోర్లం కాంగ్రెస్ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హోలీ పండగ పురస్కరించుకొని బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో హోలీ పండగను ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ పండుగ సందర్భంగా పురస్కరించుకొని బోర్లం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బూరు జనార్దన్ రెడ్డి,మన్నే బలరాం, బింగి బాలరాజు, బొప్పని శ్రీనివాస్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరూ ఈ హోలీ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు .

## ఘనంగా హోలీ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం ప్రజలు హోలీ పండగను పురస్క రించుకొని సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి చిన్న, పెద్ద తేడా లేకుం డా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలిని ఎంజాయ్ చేశారు. ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ప్రకృతి లోని అన్ని రంగుల వలే అందరి జీవితాలు రంగుల మాయం కావాలని ఆశిస్తూ ఉల్లాసంగా జరుపుకున్నారు. యువకులు డీజే, బ్యాండ్ మేళాలతో డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా, ఆనందంగా గడిపారు.

## ఉత్సాహంగా గొల్లడి తాండలో గ్రామ యువకుల హోలీ సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని గొల్లడి తాండ లో గ్రామ యువకులు పెద్దలు పిల్లలు ఉత్సాహంగా ప్రకృతిలోని అన్ని రంగులుఉంటాయిఅలాగేమనందరి జీవితం కూడా రంగుల మయం కావాలని ఆశిస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారుఅన్ని వర్గాల ప్రజలు కలసి మెలసి హోలీ పండగ ప్రతి సంవత్సరం మంచిగా జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో మంజ తారసింగ్, మంజ జైపాల్, మంజ రాష్ట్ర బాయి, మంజ వేణుక, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 సాధించిన గోపాలరావును అభినందించిన బీపీ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని జానకిపురం నుండి గ్రూప్ 2 ఫలితాల్లో 652 ర్యాంకు సాధించి అత్యున్నత ఉద్యోగాన్ని సాధించిన కోట గోపాల్ రావు ను శుక్రవారం శాలువతో సత్కరించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ యువనేత బిపి నాయక్. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీపీ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి అత్యంత ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీ పరీక్షలలో సత్తా చాటడం నిజంగా శుభ పరిణామం అని, గోపాలరావు చేసిన కృషి అభినందనీయమని గ్రూప్ 1 కూడా సాధించాలని అభిలాషించారు. ఈ సందర్భంగా గోపాలరావు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి సన్మానించారు. సరైన ఏకాగ్రత, పట్టుదలతో కూడిన ప్రయత్నం , నిర్దేశమైన లక్ష్యం ఉంటే ఏదైనా సాధ్యమేనని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో అనమర్ది వెంకటేశ్వరరావు, తన్నీరు నరసింహారావు, గోగుల వెంకటేశ్వర్లు, గంగుల పాపారావు, బీరెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామ అయ్యప్ప స్వామి భక్తి బృందం వారు అయ్యప్ప జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం లక్ష్మీపురం శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త బృందం అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేక అర్చనలు, భక్తి శ్రద్ధలతో చేసి, అనంతరం మహానదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించి భక్తి పారవశ్యంతో తరించారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప బృందం సభ్యులు, చింతల గోవిందరావు, నంద, మేడేపల్లి శ్రీనివాస చారి, మేడేపల్లి రామకోటయ్యచారి, వేముల వీరభద్ర, పులుసు నరేంద్ర, పులుసు రాజా, నల్లమోతు సురేష్, వేణు, గోపి, తదితర అయ్యప్ప భక్తి బృందం పాల్గొన్నారు.

## భాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

### ముఖ్య సహాయ నిధి పేదల పాలిట గొప్ప వరం.. ఇంచార్జి బండి రమేష్...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని బేగంపేట్ డివిజన్ (149) చెందిన గంశత్ రౌత్ కి 60,000/- రూపాయల చెక్కు మంజూరైనవి .కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్య మంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 60,000/- రూపాయలు మంజూరు అయ్యాయి. ఆ చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కూకట్పల్లి ఏం సి డైరెక్టర్ అరుణ్, బోయిన్ పల్లి ఏం సి డైరెక్టర్ అస్లాం, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి,బండి రమేష్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు....

## నారాయణపురం మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురంలో ఘనంగా హోలీ సంబరాలు చేసుకున్న పిల్లలు. ఏపూరి బన్నీ, ప్రణతి, అక్షర, అంతటి జల్లి, మిల్కీ, నాని, కుట్టి, అంతటి మను, హోలీ సంబరాలు ఘనంగా చేసుకున్నారు.

## రెంజల్ మండలంలో ఎండుతున్న పంటల పరిశీలన..

### సాగునీరందిస్తామని అధికారుల హామీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పొట్టదశలో ఉన్న వరిపైరుకు సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులకు ఎట్టకేలకు అధికారులు కదిలారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనకు వచ్చారు.రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో పసుపు వాగు పక్కన ఉ న్న సుమారు100 ఎకరాల వరిపంట పొలాలకు నీరు అందక బీడు వారుతున్నాయని స్థానిక రైతులు సోషల్ మీడియా ద్వారా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి తెలిసేలా పోస్టులు చేశారు. సోషల్ మీడియా పోస్టులపై స్పందించిన రెంజల్ మండలం ఏఈ,ఏవో,ఇరిగేషన్ అధికారులు పంట పొలాల పరిశీలనకు వచ్చారు నీటివిడుదలకు చర్యలు తీసుకొని పంటలను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని రోజుల పాటు సాగునీటి సరఫరా లేకపోతే మరో 300 ఎకరాల్లో సైతం పంటలు ఎండిపోయే ప్రమాదముందని స్థానిక రైతులు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. సాగునీరందించి తమ పంటలను కాపాడాలని సదరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. అధికారుల వెంట మాజీ వైస్ ఎంపీపీ యోగేశ్,రైతులు గంగాధర్,రాములు ఉన్నారు.

### ఎండుతున్న పంటలపై రైతు సెల్ఫీ...

తనకున్న ఎనిమిదిన్నర ఎకరాల వరి పంటకు నీళ్లులేక ఎండిపోతుందని నవీపేట్ మండలం లింగపూర్ గ్రామానికి చెందిన రైతు సెల్ఫీ వీడియోను వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ చేసాడు.మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సొంత మండలం లింగాపూర్ గ్రామంలో పంటకు సాగునీరు అందడం లేదని రైతు తన ఆవేదనను వ్యక్తం చేసాడు.తన ఎనిమిదిన్నర ఎకరాల పొలం పొట్ట దశలో ఉందని లింగాపూర్ వాగు ఎండిపోయి ఇప్పుడు నీరు అందడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయింది అని రైతు ఆందోళన వ్యక్తం చేసాడు.ఈ విషయాన్ని సదరు రైతు సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అదిప్పుడు వైరల్ గా మారింది.

## ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోనెపూడి సత్య ప్రకాష్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోనెపూడి సత్య ప్రకాష్ జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా,కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని దీవించారు.. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, శరత్, నాగేశ్వరరావు, లక్ష్మణ్, చిక్కం వంశీ, అనిల్, చందు, పాతూరు గోపి, సాయి శ్రీనివాస్, రాజేష్ రాయ్, దినేష్, జస్వంత్, ప్రభాకర్, నాని, సురేష్, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు..

## పిల్లలతో కలిసి హొళి పండుగ జరుపుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

### డివిజన్ ప్రజలందరికీ హొళి పండుగ శుభాకాంక్షలు.. వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హొళి పండుగ శుభసందర్భంగా 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పిల్లలతో కలిసి హొళి ఆడి రంగుల పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే హొళి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. రసాయనికి రంగులు వాడకుండా, సహజమైన రంగులతోనే హొళి పండుగను జరుపుకోవాలని కోరుతూ.. డివిజన్ ప్రజలందరికీ హొళి పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు...

since 2007
ట్రైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
15-03-2025


# రాజ్యాంగ సమాఖ్యకు డీలిమిటేషన్ విరుద్ధం

- ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కేంద్రం బాధ్యత
- పునర్విభజన అంశంపై ఏకాభిప్రాయం తీసుకురావాలి : కేరళ సీఎం పినరయి విజయన్
- 22న చెన్నై సమావేశానికి విజయన్‌ను ఆహ్వానించిన డీఎంకే

న్యూఢిల్లీ : రాజ్యాంగ సమాఖ్య సూత్రాలకు విరుద్ధంగా డీలిమిటేషన్ ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. తమిళనాడు ఐటీ మంత్రి పళనివేల్ తియాగ రాజన్, డీఎంకే ఎంపీ తమిజాచి తంగపాండియన్‌లు శుక్రవారం కేరళలోని తిరువనంతపురంలో సీఎం విజయన్‌ను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎమ్వీ గోవిందన్‌లను వేర్వేరుగా కలిశారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేసే డీలిమిటేషన్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఈ నెల 22న చెన్నైలో నిర్వహించనున్న సమావేశానికి వారిని ఆహ్వానించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆహ్వానపత్రాన్ని వారికి అందజేశారు. తమిళనాడు ప్రభుత్వం చేస్తున్న ఉద్యమానికి పినరయి విజయన్ సంఘీభావం ప్రకటించారు. ఏకపక్షంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్యనైనా ప్రతిఘటించేందుకు, బీజేపీయేతర పాలిత రాష్ట్రాలను ఉమ్మడి వేదికపై ఏకం చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పినరయి విజయన్ అభినందించారు. ప్రజాస్వామ్యం, సమాఖ్యవాద విలువలను గాలికి వదిలేసి, లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ప్రయత్నాన్ని ప్రతిఘటించేందుకు ప్రభావిత రాష్ట్రాలు కలిసి వస్తున్నాయని పినరయి విజయన్ తెలిపారు. ఈ అంశంపై ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలన్నారు. ఏ రాష్ట్రంలోనూ ప్రస్తుతం ఉన్న దామాషా సీట్ల వాటాను తగ్గించకుండానే డీలిమిటేషన్ చేయాలని డిమాండ్ చేశారు. జనాభా నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలను శిక్షించకూడదన్నారు. స్వాతంత్ర్యం తరువాత కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన విధానాలకు అనుగుణంగా జనాభాను తగ్గించుకున్న రాష్ట్రాలకు పార్లమెంటులో దామాషా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం అన్యాయమన్నారు. ఈ చర్య వీటన్నింటిలోనూ విఫలమైన రాష్ట్రాలకు బహుమతులు ఇచ్చినట్టే అవుతుందని వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాలకు అదనపు నియోజకవర్గాలు లభిస్తాయనే కేంద్ర ప్రభుత్వ వాదనలను పూర్తిగా అంగీకరించలేమన్నారు. దక్షిణ భారత రాష్ట్రాల ఆందోళనలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని సూచించారు.

# రంగుల కేళీ హెూలీ...!

ట్రైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





రంగుల కేళీతో ఊరూవాడ సందడిగా మారింది. శుక్రవారం చిన్నగూడూరు మండల కేంద్రంలో హెూలీ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వాడవాడలా హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి. పలువురు మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ ని కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ మాజీ జెడ్పిటిసి సునీత మురళీధర్ రెడ్డి, స్థానిక ఎస్సై జై ఝాన్సీ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి.ఎస్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి ధారా సింగ్, అయూబ్ పాషా పలువురు నాయకులు చిన్నగూడూరు మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. తదితరులు పాల్గొని హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ఘనంగా కూకట్ పల్లిలో జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

## ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ



ట్రైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కూకట్ పల్లి మున్సిపల్ ఆఫీస్ దగ్గర జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లాశంకర్ , సత్యసాయి ,అడబాల షణ్ముఖ , బలిజేపల్లి శంకర్రావు ,పులగం సుబ్బు మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి, అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో రంగుల కోలాహలంతో హెూలీ వేడుకలు

## తుంగతుర్తి నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో




ట్రైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో రంగుల పండగ హెూలీని తుంగతుర్తి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తీరొక్క ఒక్క రంగులతో మోదుగు పూల రంగుతో ప్రేమ అనురాగాలతో చిన్న పెద్ద అందరూ కలిసిపోయి కులమతాలకు అతీతంగా ఆత్మీయంగా హెూలీ సంబరాలను జరుపుకున్నారు. హెూలీ పండుగ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జర్నలిస్టులు ఓరుగంటి సుభాష్, డగాని గుండగాని రాము, వెలుగు సైదులు, ఓరుగంటి శ్రీనివాస్, పోతరాజు వెంకన్న, కొండగడుపుల ఎల్లయ్య, సైదులు, యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి పండుగ...

## అంబరాన్నంటిన బిఎంఆర్ రెసిడెన్సీలో హెూలీ సంబరాలు...

ట్రైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



హైదర్ నగర్ డివిజన్ శ్రీనివాస్ కాలనీలోని బిఎంఆర్ రెసిడెన్సీలో హెూలీ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగను చిన్న పెద్ద అందరు కలిసి రంగులు చల్లుకుంటూ సంబురంగా గడిపారు. డీజే పాటలు సంస్కృతిగా నృత్యాలతో వేడుకలు అంబరాన్ని అంటాయి. మధ్యాహ్నం అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమం లో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్, మురారి, శ్రీనివాస్, ఆకుల వాసు, సుమన్ బాబూ, శ్రీహరి, విష్ణువర్ధన్ రెడ్డి చైతన్య కుమార్ రెడ్డి, నాగరాజు,గోపి కృష్ణ రెడ్డి, రమేష్, ఉన్నారు..

# స్నేహం, ఐక్యత, ఆనందానికి సంకేతం, హెూళి పండుగ.. : రోజాదేవి రంగారావు



ట్రైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హెూలీ పండుగ సందర్భంగా వారి నివాసం దగ్గర స్థానిక మహిళలు, పిల్లలు, శానిటేషన్ సిబ్బందితో కలిసి హెూలీ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. కార్పొరేటర్ మాట్లాడుతూ హెూలీ అనేది స్నేహం, ఐక్యత, ఆనందం యొక్క సంకేతం అని పేర్కొన్నారు ఈ పండుగను అంతులేని తేడాలు మర్చిపోతూ, ప్రేమ, ఐక్యతను పెంపొందించేలా ప్రకృతి సిద్ధంగా తయారైన రంగులతో జరుపుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరూ జీవితం హెూలీ పండుగ లాగా రంగులమయం కావాలని కోరారు .

# 16న 5కే రన్ కార్యక్రమం..

## అందరూ పాల్గొని విజయవంతం చేయాలి..

ట్రైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



అవనీ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో మార్చి 16వ తేదీన నిర్వహించే 5కే రన్ కార్యక్రమం గురించి తెలియజేయుటకు పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తూ, మహిళలకు ప్రతి చోట గౌరవించాలని, విలువ ఇవ్వాలని, వారి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటూ మార్చి 16వ తేదీన శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో జరుగుతున్న 5కే రన్ కార్యక్రమానికి అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, పిలుపునిచ్చారు.

# ఉత్సాహంగా సిద్దాపూర్‌లో హెూలీ సంబరాలు

ట్రైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



వర్ని మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో గ్రామ యువకులు పెద్దలు పిల్లలు ఉత్సాహంగా ప్రకృతిలోని అన్ని రంగులుఉంటాయి అని అలాగేమనందరి జీవితం కూడా రంగుల మయం కావాలని ఆశిస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు.అన్ని వర్గాల ప్రజలు కలసి మెలసి హెూలీ పండగ ప్రతి సంవత్సరం మంచిగా జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో బర్దావల్ గజిరం నాయక్, బర్దావల్ హీరా నాయక్,కానా నాయక్, బర్దావల్ బల్ సింగ్, బామన్ సూరత్ రామ్, బర్దావల్ దశరథ్ నాయక్, బర్దావల్ బర్యా నాయక్, మరియు గ్రామ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌ను అవమానించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

## మీ అహంకార ధోరణి మార్చుకోకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారు

## తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

ట్రైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షం టిఆర్ఎస్ పార్టీ వాళ్ళ అహంకారంతో ఆ మర్యాదగా మాట్లాడుతున్న వాళ్ల వ్యవహార శైలి చూసినట్లయితే పూర్తిగా అసహనం అహంకారం అవివేకం తో కూడినటువంటి మాటలు మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి దళిత స్పీకర్ను ఉద్దేశించి ఆ మర్యాదగా మాట్లాడడం ఏక వచనంతో సంబోధించడం మీ మూరత్వాన్ని తెలియజేస్తుంది అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందాన్ని ఇవ్వడం కోసం రైతు బోనస్ అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది. గడిచిన 10 సంవత్సరాలు కాలంలో సంపాదించుకోనీ దోచుకోని దాచుకున్న మీరు కాంగ్రెస్ చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలును చూసి తట్టుకోలేని మీరు చేసిన అభివృద్ధిని అబద్ధాలు అని చెప్పడం ఎంతవరకు కరెక్ట్. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అబద్ధమా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అబద్ధమా రైతులకు ఇచ్చిన బోనస్ అబద్ధమా మరోసారి అబద్ధాలతో ప్రజల్ని మోసం చేయాలని చూస్తే. ప్రజలు చూస్తూ ఊరుకోరు తస్మాత్ జాగ్రత్త .పిచ్చి మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయి. మీరు మాట్లాడుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.రాబోయే రోజుల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారు జగదీశ్వర్ రెడ్డి తీరును పూర్తిగా ఖండిస్తున్నాను.

# ఉత్సాహంగా బోర్లం గ్రామ యువకుల హెూలీ సంబరాలు..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గ్రామ యువకులు పెద్దలు పిల్లలు ఉత్సాహంగాప్రకృతిలోని అన్ని రంగులు ఉంటాయి. అలాగేమనందరి జీవితం కూడా రంగుల మయం కావాలని ఆశిస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారుఅన్ని వర్గాల ప్రజలు కలసి మెలసి హెూలీ పండగ ప్రతి సంవత్సరం మంచిగా జరుపుకోవాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలోమన్నె సాయిలు కాపర్తి భరత్ సేట్, మన్నె ఐకేపీ సాయిలు, సంగేమ్ హరిప్రసాద్, బేగరి డాక్టర్ సాయిలు, కుర్మ గంగాధర్, పూజం జీవన్ ,బేగరి వెంకట రత్నం, మన్నె అనిల్ కుమార్, మన్నె సురేష్, మన్నె విట్టల్, తదితరులు, పాల్గొన్నారు.

# మెగాస్టార్‌కు మరో అరుదైన గౌరవం



ట్రైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అగ్ర కథానాయకుడు మెగాస్టార్ డా. చిరంజీవి కొణిదలకి హౌస్ ఆఫ్ కామన్స్ – యు.కె పార్లమెంట్‌లో గౌరవ సత్కారం జరగనున్నది. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ, యుకె కి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ సభ్యుడు నవేందు మిశ్రా చిరంజీవి ని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ సినిమా, ప్రజాసేవ.. దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్‌షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. ఇది ఆయన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. యు.కెకు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీవిని సన్మానించటం, ఆయనకు లైఫ్‌టైమ్ ఆచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వటం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గత ఏడాది అత్యంత సమర్థవంతమైన నటుడు, డ్యాన్సర్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో సత్కరించబడ్డారు. ఎ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా, అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును ప్రదానం చేసింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999